31వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
గురువారం 11 సెప్టెంబర్ 2025 పేజీలు : 8

### అర్హులకు చేయూత ఫించన్ పథకం
## లబ్ధి చేకూరేలా చర్యలు

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- చేయూత పెన్షన్లపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్




చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 11 : అర్హులకు చేయూత ఫించన్ పథకం లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ 2లో

## విద్యారంగ అభివృద్ధికి సంపూర్ణ కృషి

- రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు
- మంథని మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించిన మంత్రి శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మంథని, సెప్టెంబర్ 11 :** మంథని ప్రాంతంలో విద్యారంగ అభివృద్ధికి సంపూర్ణ కృషి చేస్తామని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు.గురువారం మంథని ప్రాంతంలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి మంథని మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించారు.మంథని మున్సిపాలిటీలో 80 లక్షల రూపాయలతో నిర్మించనున్న నూతన ట్రాన్స్ ఫార్మర్ రిపేర్ సెంటర్ కు మంత్రి శంకుస్థాపన చేశారు. పట్టణంలో ఎంపిపిఎస్ బాలికల పాఠశాల లో టీచ్ ఫర్ చేంజ్ (మంచు లక్ష్మి ఫౌండేషన్) ఆధ్వర్యంలో డిజిటల్ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,పేదలకు నాణ్యమైన విద్య అందాలని స్వచ్ఛంద సంస్థ టీచ్ ఫర్ చేంజ్ ద్వారా సేవలు అందిస్తున్న మంచు లక్ష్మి, ఇతర ప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.విద్య, వైద్య రంగాలలో స్పష్టమైన మార్పు తీసుకుని రావాలని ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మంథని నియోజకవర్గ పరిధిలో 6 ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన టీచ్ ఫర్ చేంజ్ సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటుతో పాటు పిల్లల వ్యక్తిగత అభివృద్ధికి తోడ్పాటు అందించడంలో టీచ్ ఫర్ చేంజ్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. సమాజంలో మంచి జర జరగాలని నిస్వార్ధంగా కృషి చేస్తున్న మంచు లక్ష్మి గారికి అభినందనలు తెలిపారు.విద్యా రంగంలో అభివృద్ధి కోసం ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు తమ సహకారం అందించడం సంతోషకరమని అన్నారు. విద్యతో విజ్ఞానం వస్తుందని, బాగా చదువుకున్న తర్వాత నాయకులుగా ఎదగడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు.మంథని నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తామని అన్నారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ తరగతులు ఏర్పటు చేస్తూ పిల్లలకు మెరుగైన బోధన అందించేందుకు సహకారం అందిస్తున్న 2లో

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం
## వేగవంతం చేయాలి




- జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 11 :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు.గురువారం జిల్లా కలెక్టరేట్ ఆడిటరియంలో జిల్లాలోని నియోజక వర్గం ప్రత్యేక అధికారులు,ఎంపీడీ వోలు, ఏఈ,డిఈలు మండల స్పెషల్ అధికారులు, క్లస్టర్ అధికారులతో ఇందిరమ్మ ఇండ్లపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మంజూరైనా ఇందిరమ్మ ఇండ్లను పూర్తిస్థాయిలో గ్రౌండింగ్ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం నిర్మించుకునే ప్రతి ఇంటికి 100% సబ్సిడీ క్రింద ప్రభుత్వం 5 లక్షల రూపాయలు అందజేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల కొరకై ఇసుక ఇసుక లభిస్తుం దని జగిత్యాల ప్రాంతంలో కొత్తగా ఇసుక బజార్ ఏర్పాటు చేయడం జరిగిందని లబ్ధిదారులకు తెలియజే యాలనీ కోరారు. ఇటుక కంకర బేస్మెంట్ పై 2లో

### విద్యార్థులకు నాణ్యతా
## ప్రమాణాలతో కూడిన విద్యను నేర్పించాలి

- అధ్యాపకుడిగా జిల్లా కలెక్టర్
- మల్లాపూర్ మండల కేంద్రంలోని గిరిజన బాలికల (మినీగురుకుల) పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్



**చురకలు విలేఖరి,మల్లాపూర్ సెప్టెంబర్ 11 :** పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యను నేర్పించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా గురు వారం మండలం కేందంలోని గిరిజన పాఠశాలను సందర్శించారు. అనంతరం పాఠశాలను మొత్తం సందర్శించి విద్యార్థుల స్థితిగతులను,వారికి కల్పి స్తున్న వసతులను అడిగి తెలుసు కున్నారు.అదే విధంగా విద్యా ప్రమా ణాలు, మౌళిక సదుపాయాల తీరును పరిశీలించారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. పాఠశాలలోని ప్రతీ విద్యార్థి పై ప్రత్యేక దృష్టి సారించాలని,సర్కారు బడుల్లో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు పనిచేస్తు న్నారని,భావి తరాలకు 2లో

## జగదేవుపేటలో విద్యుత్ హెల్పర్ అవినీతి భాగోతం

- విద్యుత్ అవసరాల కోసం రైతులనుండి లక్షల్లో అక్రమ వసూళ్లు
- ఉన్నతాధికారులకు పిర్యాదుచేసిన రైతులు
- విచారణలో తేలిన నిజాలు
- న్యాయం చేస్తామన్న ఏ డి



**చురకలు, విలేఖరి,వెల్గటూర్ సెప్టెంబర్ 11 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం జగదేవుపేట గ్రామ రైతుల నుండి విద్యుత్వు అవస రాలు తీరుస్తానని గ్రామానికి చెందిన విధ్యుత్ ఔట్ సోర్సింగ్ హెల్పర్ వేముల నరేష్ లక్షలాది రూపాయలు అక్రమ వసూళ్లకు పాల్పడి పనులు చేయకుండా తమను మోసం చేశాడని గురు వారం రైతులుగ్రామపంచాయితీ వద్దఆందోళనకుదిగారు.పనులు చేయక పోవడంతో డబ్బులు తిరిగి ఇవ్వాలని రైతులంతా హెల్పర్‌ను నిలదీశారు. రైతుల వద్ద దాదాపు 20 లక్షల వరకు విద్యుత్ స్థంబాలు, ట్రాన్స్ ఫార్మ ర్ కెపాసిటీపెంచడం,వ్యవసాయ విద్యుత్ మీటర్లతోపాటు వివిధ విద్యుత్ అవస రాలు తీర్చడానికి అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు తెలిసింది.విద్యుత్ శాఖలో సిబ్బంది కొరత మూలంగా ఏడేళ్ల క్రితం అవుట్ సోర్సింగ్ క్రింద హెల్పర్ గా నరేష్‌ను విద్యుత్ అధికారులు నియమించారు. ఇతని తండ్రి కూడా విద్యుత్ శాఖలో లైన్ మెన్‌గా పనిచేస్తు న్నట్లు తెలుస్తుంది.గ్రామంలో ప్రతి విధ్యుత్ సమస్యకు డబ్బు ఇవ్వనిదే పనిచేసే వాడు కాదని ఆరోపణలు న్నాయి.డబ్బులు వసూలు చేసి పనులు చేయక పోగా అడిగితే తమనే బెదిరించడంతో రైతులు స్థానిక విద్యుత్ అధికారులకు పిర్యాదుచేసినా పట్టించు కోక పోవడంతో ట్రాన్స్ కో ఎస్ఈకి రైతులు పిర్యాదు 2లో

## 13న హుజురాబాద్ కోర్టులో లోక్ అదాలత్

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ సెప్టెంబర్ 11 :** హుజురాబాద్ పట్టణంలోని సబ్ కోర్టులో ఈనెల 13న లోక్ అదాలత్ జరుగుతుందని సీనియర్ సివిల్ జడ్జి పి.బి కిరణ్ కుమార్ తెలిపారు. ఈ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లోక్ అదాలత్ ల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. చిన్న క్రిమినల్ సివిల్ తగాదాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు ఇందులో పరిష్కరించుకోవచ్చని తెలిపారు. వివిధ రకాల కేసుల్లో చాలా రోజుల నుండి కోర్టు చుట్టు తిరుగుతున్న వారు తమ సమస్యలు రాజీ పద్ధతిలో సత్వరమే పరిష్కరించుకునేందుకే లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని తెలిపారు. తద్వారా కక్షిదారులకు ఊరట కలగడంతో పాటు కోర్టులపై కూడా భారం తగ్గుతుందన్నారు. కచ్చిదారులు కేసుల విషయమై పంతాలు పట్టింపులకు వెళ్ళరాదని, సామరస్యంగా సమస్యలు పరిష్కరించుకుంటే భవిష్యత్తులో సుహృద్భావ వాతావరణం ఉంటుందన్నారు.

## జగదేవుపేటలో విద్యుత్ హెల్పర్ అవినీతి భాగోతం

**మొదటి పేజీ తరువాయి...**చేయడంతో గురు వారం గ్రామ పంచాయతీ వద్ద ఏ డి వరుణ్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టా రు. అధికారుల ముందే హెల్పర్ నరేష్ ను రైతులు నిలదీయగా సమాధానం చెప్పకుండా పారి పోయాడు.ఒక అవుట్ సోర్సింగ్ ఉద్యోగి హెల్పర్ వేముల నరేష్ ఇంత ధైర్యంగా ఎలా లక్షలాది అక్రమ వసూళ్లకు పాలపడతా డని దీనిలో స్థానిక విద్యుత్ అధికారుల హస్తం లేకపోలేదనే అనుమానాలు వ్యక్తమౌతున్నాయి.రైతులను నిండా ముంచిన హెల్పర్ నరేష్ అక్రమ వసూళ్ల బాగోతం పై పూర్తిస్థాయిలో విచారణ జరిపితే ఈయన వెనుక ఎవరైనా అధికారులు ఉన్నారేమో బయటపడే అవకాశం ఉంది. హెల్పర్ పై చర్యలు తీసుకొని తమ డబ్బు లు తిరిగి ఇప్పించి న్యాయం చేయాలని రైతులు విచారణ కి వచ్చిన అధికారుల వద్ద ఆందోళ న చేయడంతో డబ్బులు తిరిగి ఇప్పించే చర్యలు చెప్పడతామ ని విధ్యుత్ ఏ డి రైతులకు హామీ ఇచ్చారు. విచారణ లో అక్రమ వసూళ్ల బాగోతం బయటపడడంతో ఉన్నతాది కారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి



**మొదటి పేజీ తరువాయి...**ధరల నియంత్రణ ఇండ్లు లబ్ధిదారులకు ధరలు అనుగుణంగా ఉండేలా అధికారులను కమిటీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వెనుకబడి ఉన్నట్లయితే వేగవంతం పెంచాలని అధికారులకు ఆదేశించారు.మండల అధికారులతో మరియు మున్సిపల్ అధికారులు నియోజకవర్గం ప్రత్యేక అధికారులు మండల క్లస్టర్ అధికారు లతో ఇందిరమ్మ ఇండ్ల ప్రగతి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇచ్చిన గడువులోపు వారికి కేటాయించిన టార్గెట్లను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం పెంచే విధంగా లబ్ధిదారులను ప్రోత్సహించాలని అధికారులకు ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భవనాలు ప్రభుత్వం నిర్దేశించిన పరిణామం కలిగి ఉండాలని లబ్ధిదారులకు ఇట్టి విషయాన్ని తెలియజేయాలని మరియు నిర్మాణాన్ని సకాలంలో నిర్మించుకునేందుకు కావాల్సిన మేస్త్రీ లు కార్మికులను ఏర్పాటు చేసుకోవాలని అవగాహన కల్పించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకునేందుకు ముందుకు రాని లబ్ధిదారుల స్థానంలో కొత్తవారిని ఎంపిక చేయాలని ఆదేశాలు ఇచ్చారు.ఆర్థిక పరమైన సమస్యలుంటే ఐకేపి, మెప్మా సహకార సంఘాల ద్వారా రుణాలు మంజూరయ్యేలా చూడాలన్నారు. మార్కింగ్, బెస్మెంట్, స్లాబ్ లెవెల్ నిర్మాణాలపై సమీక్ష నిర్వహించారు. దశలవారీగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపు నేరుగా ఆధార్ లింక్ చేయబడిన లబ్ధిదారుడి ఖాతాలో జమ చేయడం జరుగుతుంది తెలిపారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఎటువంటి అవంతరాలకు తావు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో, అదనపు కలెక్టర్ బిఎస్ లత, జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీవో లు, మధుసూదన్, జీవాకర్ రెడ్డి, శ్రీనివాస్. డిపివో మదన్మోహన్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యారంగ అభివృద్ధికి సంపూర్ణ కృషి

**మొదటి పేజీ తరువాయి...**టీచ్ ఫర్ చేంజ్ సంస్థ స్థాపకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు డిజిటల్ తరగతులను, మూడు సంవత్సరాల వరకు టీచ్ ఫర్ చేంజ్ సంస్థ అందించే కరి కులం ను సద్వినియోగం చేసుకుంటూ పిల్లల్లో మంచి మార్పు తీసుకుని రావాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని, అవసరమైన పాఠశాలల్లో ప్రహరీ గోడ, అదనపు తరగతులు, టాయిలెట్స్ అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టామని అన్నారు.టీచ్ ఫర్ చేంజ్ సంస్థ ప్రతినిధులు ప్రముఖ నటులు మంచు లక్ష్మి మాట్లాడుతూ, మంథని లో 6 తరగతి గదులను డిజిటలైజ్ చేయడం జరిగిందని, ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో



మొత్తం మా సంస్థ ద్వారా 51 తరగతి గదులలో డిజిటల్ సౌకర్యాలు కల్పించామని అన్నారు.తమ కుటుంబ నేపథ్యం విద్య రంగం నుంచి వచ్చిందని, తమ తాతగారు హెడ్ మాస్టర్ గా పని చేసేవారని తెలిపారు. మంచి నాణ్యమైన విద్య ప్రతి ఒక్కరికి అందాలనే లక్ష్యంతో టీచ్ ఫర్ చేంజ్ సంస్థ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.పిల్లలు మంచి నాయకత్వ లక్షణాలు, జీవితంలో ఒక మంచి లక్ష్యం కలిగి ఉండాలని అన్నారు. పిల్లలు అందరూ డాక్టర్లు, ఇంజనీర్ కలెక్టర్ వంటి పెద్ద స్థాయికి చేరుకోవాలని అన్నారు. మా సంస్థ సహకారంతో ఇక్కడి పాఠశాలల్లో మంచి మార్పులు వస్తే మరిన్ని పాఠశాలల్లో సదుపాయాల కల్పనకు ముందుకు వస్తామని అన్నారు.అనంతరం మంత్రి తన క్యాంపు కార్యాలయంలో విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగ్స్ , మంథని రామగిరి కమాన్ పూర్ మండలంలో ఎంపికైన 205 లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఇందిరమ్మ లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించుకోవాలని, ప్రతి సోమవారం లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా నిధులు జమ చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నన్నయ గౌడ్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, మంథని మార్కెటింగ్ కమిటీ చైర్మన్ వెంకన్న,ఆర్.డి.ఓ. సురేష్, సహకార సంఘ అధ్యక్షులు శ్రీనివాస్, తహసిల్దార్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు చేయూత ఫించన్ పథకం లబ్ధి చేకూరేలా చర్యలు

**మొదటి పేజీ తరువాయి...**
అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో చేయూత పెన్షన్ల పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో పి.పి.టి. ద్వారా డైరెక్టర్ సెర్ప్ గోపాల్ అధికారుల కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడు తూ,చేయూత పథకం కింద వృద్ధులకు, దివ్యాంగులకు,హెచ్ఐవి వ్యాధి గ్రస్తుల కు,వితంతువులకు,నేతన్నలకు,గీత కార్మికులు,బీడి కార్మికులు,ఒంటరి మహిళలు,బీడి టేకేదార్లు,డయాలసిస్, ఫిలేరియా పెషెంట్లకు ప్రభుత్వం పెన్షన్ అందిస్తుందని అన్నారు.ప్రస్తుతం వృద్ధుల పింఛన్ తీసుకుంటున్న వారు మరణిస్తే వారి స్థానంలో జీవిత భాగస్వామికి పెన్షన్ మంజూరు చేయడం,హెచ్.ఐ.వి,డయాలసిస్ పింఛన్ పోర్టల్ ఓపెన్ ఉందని అన్నారు.ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శులు పెన్షన్ సంబంధించి రెండు రిజిస్టర్లు మెయింటెన్ చేయాలని



ఒక రిజిస్టర్లో మంజూరు చేసిన ఫించన్ దారుల వివరాలు,మరో రిజిస్టర్ లో అర్హత ఉన్న లబ్ధిదారుల వివరాలు రాయాలని,ప్రభుత్వం నుండి ఆదేశాలు వస్తే నూతన పెన్షన్లు మంజూరు చేయాలని అన్నారు.వృద్ధాప్య పెన్షన్ దారులు మరణిస్తే వెంటనే పెన్షన్ వారి జీవిత భాగస్వామికు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.పంచాయతీ కార్యదర్శులు బర్త్ సర్టిఫికెట్,డెత్ సర్టిఫికెట్ జారీ వివరాల రిజిస్టర్ పక్కాగా మెయింటైన్ చేయాలని అన్నారు.బర్త్, డెత్ సర్టిఫికెట్ 6 నెలల లోపు మాత్రమే స్థానికంగా పంచాయతీ కార్యదర్శులు జారీ చేయాలని, 6 నెలల తర్వాత రెవెన్యూ డివిజన్ అధికారికి మాత్రమే ఆ హక్కు ఉంటుందని కలెక్టర్ తెలిపారు.చేయూత పింఛన్ దారులు మరణిస్తే వెంటనే చనిపోయి నట్లు మార్కింగ్ చేయాలని అన్నారు. పెన్షన్ తీసుకుంటున్న వారు శాశ్వతంగా వలస పోతే క్షుణ్ణంగా విచారించిన తర్వాత పెన్షన్ తీసి వేయాలని అన్నారు. ప్రజా భవన్ దగ్గర జరిగే ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులను ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి రిపోర్టు 3 నుంచి 4 రోజులలో సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం అర్హులైన పేదలకు అందాలని కలెక్టర్ తెలిపారు.ఈ పథకం కింద 18 నుంచి 59 సంవత్సరాల వయసు గల నిరుపేద కుటుంబంలో సంపాదిం చే వ్యక్తి మరణించినట్లయితే ఒకేసారి 20 వేల రూపాయల సహాయం అందుతుందని, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. ఆపద్బంధు,జె.బి.వై.,ఏఏబివై పథకం లబ్ధిదారులకు ఈ స్కిమ్ వర్తించదని అన్నారు.ఈ పథకం కింద వచ్చిన దరఖాస్తులను తహసిల్దార్ క్షుణ్ణంగా విచారించి ఆర్డిఓలకు రిపోర్ట్ అందిం చాలని,డిఆర్ఓ ద్వారా సెర్ఫ్కు దరఖా స్తులు పంపడం జరుగుతుందని అన్నారు.ఆధార్ కార్డు, డెత్ సర్టిఫికెట్ ,బ్యాంక్ పాస్ పుస్తకం రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం మొదలగు పత్రాలతో వీటిని పరిశీలించాలని అన్నారు.జిల్లాలో ఆత్మహత్యలు చేసు కున్న రైతు నేతన్న కుటుంబాలలో ఈ పథకానికి ఎవరైనా అర్హులు ఉంటారు లేదు పరిశీలించి ప్రతిపాదన సమర్పిం చాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశం లో డైరెక్టర్ సెర్ప్ గోపాల్,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ కార్యదర్శుల, వార్డ్ ఆఫీసర్లు పోస్టల్ సిబ్బంది సెక్షన్ అసిస్టెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యను నేర్పించాలి

**మొదటి పేజీ తరువాయి...**
అవసరమైన విద్యా బోధన చేయడం జరుగుతున్నదని తెలిపారు. విద్యార్థుల తో ముఖాముఖి సంభాషణ జరిపి వారికి పాఠాలు చదివించి వారి బోధన స్థితిగతులను ప్రత్యేకంగా పరిశీలిం చారు.పాఠశాలలో విద్యార్థుల హాజరు, తరగతుల నిర్వహణ, పారిశుద్ధ్య సౌక ర్యాలు వంటి అంశాలను పరిశీలిం చారు.విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశిం చిన మెనూ ప్రకారం భోజనం అందు తున్నదా అనే విషయాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, భోజన తయారీ విషయంలో నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశిం చారు.అదేవిదంగా ఒప్పంద నిర్వాహ కుడితో మాట్లాడి నాణ్యతతో కూడిన సరుకులు అందించాలని తెలిపారు. పాఠశాల తరగతి గదులలో పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఉపాధ్యా యులకు ఆదేశించారు.వర్షాకాలం దొమలు వృద్ధి చెందే అవకాశం ఉన్నందున పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు తొలగించి,శానిటేషన్ చేయిం చాలని సూచించారు.ముఖ్యంగా పాఠశాల ఉపాధ్యాయులు సమయ




పాలన తప్పకుండా పాటించాలని అన్నా రు.మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్, ఎస్సీ వెల్ఫేర్ జిల్లా అధికారి రాజ్ కుమార్, తహసీల్దార్ రమేష్, గిరిజన గురుకుల పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ప్రియాంక సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నిబంధనలు అతిక్రమిస్తే ఫర్టిలేజర్ లైసెన్స్ రద్దు

**-కోరుట్ల డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (11) :** నిబంధనల ప్రకారం ఎరువుల విక్రయాలు చేయక అతిక్రమిస్తె ఫర్టిలేజర్ లైసెన్స్ రద్దు చేస్తామని జగిత్యాల జిల్లా కోరుట్ల డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్ అన్నారు. గురువారం ఇబ్రహీంపట్నం మండలంలోని పలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘలలో కోరుట్ల డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్ అకస్మిక తనిఖీ నిర్వహించారు.స్టాక్ రిజిస్టర్ మరియు ఈపోస్‌లో ఎరువుల అమ్మకాలు పరిశీలించారు.ఈ సందర్భంగా ఎరువుల విక్రయాలలో నిబంధనలు తప్పకుండా పాటించాలని, ఎరువుల అమ్మకాలు తప్పనిసరిగా ఈపోస్ ద్వారా చేపట్టాలన్నారు. అమ్మకాలుకి సంబందించిన రిజిస్టర్ తప్పనిసరిగా మెయింటెయిన్ చేయాలని,లేనిచో ఫర్టిలేజర్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందన్నారు. రైతులకి అవసరం మేరకే యూరియా విక్రయించాలని అధిక మొత్తంలో కొందరికే ఇవ్వరాదని, రైతులు కూడా అవసరం మేరకే యూరియా కొనుగోలు చేసి కృత్రిమ కొరత సృష్టించకుండ సహకరించాలని సుచించారు.ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అకు రాజ్‌కుమార్ ,సహకారసంఘ కార్యదర్శులు సతిష్, మహేంధర్,సంపత్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టి ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**-కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియెజికవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (11) :** కాంగ్రెస్ పార్టి ప్రభుత్వం లో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నయని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియెజిక వర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు.గురువారం ఇబ్రహింపట్నం మండల కేంద్రంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండలం లోని అయా గ్రామాలకు చెందిన 13మంది లబ్దిదారులకు మంజూరైన రూపాయలు లక్షల 37.5వేల విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను స్థానిక నాయకులతో కలిసి కోరుట్ల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ద్వేయమని, ముఖ్యమంత్రి సహాయనిధితో ప్రభుత్వం ప్రజలను ఆదుకుంటుందని,ఆనారోగ్య సమస్య వల్ల ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్న పేద మధ్య తరగతి ప్రజలను చికిత్స కోసం ఖర్చైనా వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా అందజేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు.గత ప్రభుత్వంలో ఇంత తొందరగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు వచ్చేవి కావని ఇది ప్రజా ప్రభుత్వం కాబట్టి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు. అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి ,మార్కెట్ కమిటీ చేర్మెన్ బోరిగాం రాజు,ఎస్సీ సెల్ అధ్యక్షులు దుదిగం గంగాధర్,మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్,మాజీ ఎంపీటీసీ పొనుకంటి వెంకట్, కిసాన్ సెల్ అధ్యక్షులు క్యాతం తిరుపతి రెడ్డి,సహకారసంఘ చైర్మన్ బస శ్రావణ్,కాశీరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎఎంసి డైరెక్టర్ శంకర్ రెడ్డి,కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు మేడికొండ రమేష్, నల్ల రమేష్,సింగని మారుతీ,పెంట లింబాద్రి, కనక నగేష్,నాంపల్లి వెంకటద్రి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కిచెన్ షెడ్డు,జి పి భవన నిర్మాణానికి భూమి పూజ

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, సెప్టెంబర్ 11 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లి ఆదర్శ పాఠశాలలో నూతన కిచెన్ షెడ్డు, సంకెనపల్లిలో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి గురువారం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, ఎంపిడిఓ కృపాకర్ లు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.రాష్ట్ర మంత్రి అడ్లూరిఆదేశం మేరకు ఈ కార్యక్రమం చేపట్టిన ట్లు వారు తెలిపారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటి పర్తి శైలేందర్ రెడ్డి,



ఏఎంసీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి,మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్,ఆలయ కమిటీ చైర్మన్ పూధరి రమేష్,మాజీ ఉప సర్పంచ్ లు గుండాటి సందీప్ రెడ్డి, ముచ్చర్ల తిరుపతి,బిసి సెల్ అధ్యక్షుడు బందెల ఉదయ్ గౌడ్,జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గంద్ర శ్రీకాంత్ రావ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జూపాక ప్రవీణ్,బిసగోని హరీష్ గౌడ్, సప్ప లింగయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు వేల్పుల రవి, దుంపటి సత్యం,పాదం శ్రీనివాస్, మన్నె జితేందర్, వేణుక శ్రీనివాస్, అన్నమనేని సత్యనారాయణ రావు,రామిళ్ల లక్ష్మణ్, మొకనపెల్లి సతీష్, ఆశయ్య,వేముల ప్రవీణ్, గర్వన్దుల శ్రీనివాస్,నర్సయ్య, రాయంచు సతీష్,శ్రీహరి, బుచ్చయ్య,ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణ ప్రసాద్, పంచాయతీ రాజ్ ఏ.ఈ రాజ్ కుమార్,కుమ్మరిపల్లె,సంకనపెల్లి పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గం ఎన్నిక

**చురకలు విలేకరి, బీర్ పూర్, సెప్టెంబర్ 1 :**

బీర్పూర్, సారంగాపూర్ ఉమ్మడి మండలం డ్రాగెస్ట్ అండ్ కెమిస్ట్రీ సంఘ సమావేశం బీర్పూర్ శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి గుట్ట కింద గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు మామిడిపల్లి రాజలింగం, ప్రధాన కార్యదర్శి కనకం ఆగస్టు, కోశాధికారి ఎర్ర శ్రీహరి ఉపాధ్యక్షులు చెట్ల శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కాసం మల్లేశం చంద్రశేఖర్ శనిగారపు రాజేష్, మహేందర్ రంజిత్ దేవేందర్ మల్లేశం జ్ఞానేశ్వర్ గంగాధర్ గంగారం మరియు తదితరులు ఉన్నారు.



## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

**-ప్రిన్సిపాల్ ఇమ్రాన్ ఖాన్**



**చురకలు ప్రతినిధి కోరుట్ల, సెప్టెంబర్ 11 :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా విద్యార్థులకు ప్రతిభా పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఇమ్రాన్ ఖాన్ బహుమతులను అందజేశారు.అనంతరం తెలంగాణ పోరాట యోధురాలు వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఇమ్రాన్ ఖాన్ మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి కృషి చేస్తేనే ఉన్నత స్థాయికి ఎదగగలరు. పట్టుదలతో చదువుకుంటే భవిష్యత్తులో గొప్ప విజయాలు సాధించవచ్చు అని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గంగ ప్రసాద్, అధ్యాపకులు నటరాజన్, హబీబ్, అక్కినేని శ్రీనివాస్, సాదిక్, షేక్ ఫాతిమా, అహ్మద్, రహమత్,సంజీవ్ ప్రసాద్,లెక్చరర్స్,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**-ఎస్సై జి.సతీష్**




**చురకలు విలేఖరి, బుగ్గారం ,సెప్టెంబర్ 11 :** ఈనెల 13న జరగనున్న జాతీయ లోక్ అదాలతును సద్వినియోగం చేసుకోవాలని బుగ్గారం మండలం సబ్ ఇన్స్పెక్టర్ జి, సతీష్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.రాజీ మార్గమే రాజమార్గం పోరాడితే ఒక్కడే గెలుస్తారు, రాజీపడితే ఇద్దరూ గెలుస్తారని ఆయన అన్నారు.జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, కోర్టులలో పెండింగ్లో ఉన్న కేసుల సామరస్య పరిష్కారానికి, సత్వర న్యాయం అందించేందుకు, ఈనెల 13 న నేషనల్ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు నిర్ణయం తీసుకొచ్చిందన్నారు.ఈ లోక్ అదాలత్లో వివిధ రకాల కేసులు, ముఖ్యంగా పాత పెండింగ్ కేసులు, పరస్పర ఒప్పందం ద్వారా త్వరితంగా పరిష్కరించబడతాయి. ప్రజలు తమ కేసులను సామరస్యంగా పరిష్కరించుకునే ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు. ఇరు వర్గాల అంగీకారంతో సత్వర పరిష్కారం పొందవచ్చు. మరింత సమాచారం కోసం పోలీస్ అధికారులను సంప్రదించాలని బుగ్గారం మండలం సబ్ ఇన్స్పెక్టర్ జి, సతీష్ సూచించారు.

## గంగాధర్‌కు ఇండియన్ స్కూల్ అవార్డు



**చురకలు విలేకరి, కొడిమ్యాల, సెప్టెంబర్ 11 :** గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ లో జరిగిన ఇండియన్ స్కూల్ అవార్డుల కార్యక్రమంలో తెలంగాణకు చెందిన అడ్లగట్ట గంగాధర్ ఇండియన్ స్కూల్ అవార్డు అందుకున్నారు. గంగాధర్ తన వినూత్న బోధనలతో అంగులియా అబాకర్ 2.0 విధానం అబాకస్ స్పీడ్ క్యాలిక్యులేషన్ నూతన ఒరవడిని సృష్టించారు. గంగాధర్ ఇండియన్ స్కూల్ అవార్డు అందుకోవడం పట్ల పలువురు ఉపాధ్యాయులు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# మాతృభాష తెలుగులో విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలి

## -జిల్లా విద్యాధికారి రాము



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, సెప్టెంబర్ 11 :** మాతృభాష తెలుగులో విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయు లు కృషి చేయాలని జగిత్యాల జిల్లా విద్యాధికారి కె.రాము సూచించారు.గురువారం వెల్గటూర్ మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఉన్నత స్థాయి తెలుగు ఉపాధ్యాయుల పాఠశాల సముదాయ సమావేశాన్ని ఆయన ఆకస్మికంగా పర్యవేక్షించారు.మాతృ భాష బోధన కేవలం పాఠ్య పుస్తకానికి పరిమితం కాకుండా విభిన్న ప్రక్రియల లో విద్యార్థులకు ఆలోచనా శక్తిని పెంపొందించేలా కృషి చేయాలని సూచించారు.వివిధ రకాల పోటీ పరీక్షల్లో విద్యార్థులు తెలుగును ఆప్షన్ గా ఎంచుకునే స్థాయికి వారిని తీర్చిదిద్దాలనిఅభిప్రాయపడ్డారుతెలుగు మాధ్యమంలో బీటెక్,తదితర ఉన్నత చదువులు చదువుతున్న విద్యార్థులు మంచి విజయాలు సాధించారని పేర్కొన్నారు.మలిదశ తెలంగాణ ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని అందరూ మాతృ భాష ఉద్యమంలో భాగస్వాములు కావాలని భాషా ఉపాధ్యాయులకు సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న డిజిటల్ బోధన తదితర అంశాల గురించి సమాజంలో ప్రచారం కల్పించకపోవడంవల్ల ప్రభుత్వ పాఠశాలు నిరాదరణకు గురయ్యే పరిస్థితి ఎదురవుతుందన్నారు. సముదాయసమావేశంలో నేర్చుకున్న అంశాలను తరగతిగదిలో విజయ వంతంగా అమలుపరచాలని, బోధనా భ్యాసన ప్రక్రియలను పరస్పరం పంచు కుంటూ వ్యవస్థలో ఒక శక్తిగా మరింత సమర్థవంతంగా ముందుకు సాగాలని ఆయన మార్గదర్శనం చేశారు.సముదాయ సమావేశం సమర్థవంతంగా నిర్వహించడం పట్ల మండల విద్యాధికారి,కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, ఆర్పిలను అభినందించి,సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తెలుగు భాష ఉపాధ్యాయులు జిల్లా విద్యాధికారిని శాలువాతో సత్కరించారు.మాతృభాష బోధనలో జిల్లాను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా కృషి చేస్తామని ఆయనకు హామీ ఇచ్చారు.వెల్గటూర్,గొల్లపల్లి మండల విద్యాధికారులు బోనగిరి ప్రభాకర్,చెరుకు రాజన్న,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చిప్ప నందయ్య, తెలుగు డిఆర్పి డా.కస్తూరి వేణుగోపాల్, సబ్జెక్ట్ ఆర్పి జె చంద్రశేఖర్, సి ఆర్ పి వైద్య వెంకటేష్, వెల్గటూరు, ఎండపల్లి, గొల్లపల్లి మండల లోని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో బోధించే తెలుగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సరస్వతీ శిశు మందిర్ ఆధ్వర్యంలో మాతృ భారతి సమ్మేళనం



**చురకలు ప్రతినిధి కోరుట్ల సెప్టెంబర్,11 :** సరస్వతీ శిశు మందిర్ లో ఆర్.ఎస్.ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా మహిళలతో మాతృ భారతి సమ్మేళనం సన్నాహక సమావేశం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి పాఠశాల పోషకులు సహా సుమారు 50 మంది హాజర య్యారు.ఈ సమావేశం లో ప్రధానంగా నేటి సమాజంలో తల్లుల పాత్ర, పిల్లలకు సమాజంలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన కల్పించడం, పిల్లల ప్రవర్తనకు తల్లులు మార్గదర్శ కత్వం వహించే విధానాలు వంటి అంశాలపై చర్చ జరిగింది.అలాగే స్త్రీమూర్తుల సప్తశక్తులు, పర్యావరణ పరిరక్షణ, స్వదేశీ వస్తువుల వినియోగం గురించి విస్తృతంగా వివరాలు అందించ బడ్డాయి.తల్లుల బాధ్యతలు, సంప్రదాయ విలువలు,కట్టు-బొట్టు-వస్త్రధారణ విషయాలపై మాతృమూర్తులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బండారి కమలాకర్ రావు - జిల్లా ప్రధాన కార్యదర్శి,సాంబ శివరావు సిద్ధిపేట జిల్లా కార్యదర్శి,మాతృ భారతి ప్రభారి కాటం రవీందర్ కరీంనగర్ విభాగ్ శైక్షణిక ప్రముఖ్, బాజోజు శ్రీనివాస్ జిల్లా సహ కార్యదర్శి,వనపర్తి చంద్ర మోహన్ - పాఠశాల ప్రబంధ కారిణి కార్యదర్శి,అందె శివ ప్రసాద్, నీలి శ్రీనివాస్ (కోశాధికారి),కొత్త సందీప్, ప్రధానోపాధ్యాయులు: గోపు వెంకటేష్, ముదిగొండ రాజేశం,ప్రబంధ కారిణి, తాటికొండ విశాల్,ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు: బాజోజు పద్మశ్రీ,గంగుల లావణ్య, వాసం రాజమణి తదితరులు ఈ సమావేశం తల్లులలో అవగాహన పెంపొందిస్తూ, సమాజ అభివృద్ధికి మహిళల పాత్రను బలపరిచే వేదికగా నిలిచింది.

# స్థానిక ఎన్నికల్లో గెలుపుకు కృషి చేయాలి



**చురకలు విలేకరి, గొల్లపల్లి, సెప్టెంబర్ 11 :** త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ శ్రేణులు సైనికుల్లా పని చేయాలని గొల్లపల్లి బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు గోస్కుల జలందర్ పిలుపునిచ్చారు. గురువారం గొల్లపల్లి మండలం గోవిందుపల్లి గ్రామంలో వీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జీవన్ అధ్యక్షతన పార్టీ జండా ఆవిష్కరించి, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సహకారంతో గోవిందుపల్లి లో లక్షలాది రూపాయల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కోఆర్డినేటర్ బోయపోతు గంగాధర్, పాక్స్ చైర్మన్ వెంకటశ్రీ మాధవరావు, మాజీ ఎంపీపీ నక్క శంకర్, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, మాజీ మార్కెట్ చైర్మన్ కాంపెల్లి హన్మాండ్లు, మాజీ వైస్ చైర్మన్ కనుక్కుట్లలింగారెడ్డి, ఎడముల మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు నేరెళ్ల గంగారెడ్డి, ఎరవేణి రమేష్, పాక్స్ వైస్ చైర్మన్ నవ్వ తిరుపతి, మాజీ ఎంపీటీసీ మహబూబ్, ఇప్ప మల్లేశం, నాయకులు మల్లారెడ్డి, కోట మహేష్, మనోజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచితంగా పశువైద్య శిబిరాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్



**చురుకలు ప్రతినిధి,మెట్‌పల్లి , సెప్టెంబర్ 11 :** మండలం ఆరపేట గ్రామంలో జాతీయ సేవా పథకంలో భాగంగా పశువైద్య మరియు పశు సంవర్థక శాఖ మరియు పశువైద్య కళాశాల కోరుట్ల వారి అధ్వర్యంలో ఉచితంగా పశువైద్య శిబిరాన్ని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ దాసరి శ్రీని వాస్, మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కూన గోవర్ధన్ ప్రారం భించారు.ఈ కార్యక్రమంలో ఆవులు, గేదెలకు చూడి పరీక్షలు, గర్భకోశ వ్యాధి చికిత్సలు, పొదుగు వాపు వ్యాధి మరియు అనారోగ్యం ఉన్న గొర్రెలు, మేకల్లో చికిత్స అందించడం అలాగే పేడ పరీక్షల ద్వారా వ్యాధి నిర్ధారణ చేసి నట్టల నివారణ మందులు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మెట్టుపల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సుష్మ, ప్రొఫెసర్లు డాక్టర్ సునీల్ ఆనంద్, డాక్టర్ విశాల్, డాక్టర్ సురేష్, డాక్టర్ రవికాంత్ పశువుల్లో వర్షాకాలం లో వచ్చే వ్యాధులు,నివారణకు తీసుకోవ లసిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయక సిబ్బంది రమణయ్య, రమా దేవి,ఆఫీస్ సబర్డినేట్ దిలీప్,మోహన్ గ్రామస్తులు, పాడిరైతులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సంఘాలకూ గుర్తింపునివ్వాలి




**చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 11 :** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలపై చర్చించడానికి పెన్షనర్ల సంఘాలకూ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్లో పాల్గొనడానికి గుర్తింపునివ్వాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ప్రభుత్వంను కోరారు.గురువారం ఆయన జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ 2014 లో రద్దు చేసిన అప్పటి బి.ఆర్.ఎస్. ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాలకు గుర్తింపు నివ్వడంతో పాటు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వం కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సి.హన్మంత్ రెడ్డి,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, అసోసియేట్ అధ్యక్షుడు బొల్లం విజయ్,ఉపాధ్యక్షులు వెలముల ప్రకాష్ రావు,దిండిగాల విఠల్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఎం.డి.యాకూబ్, సత్యనారాయణ,సయ్యద్ యూసుఫ్, ఎం.డి.ఇక్బాల్,విజయలక్ష్మి,కరుణ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి ఆత్మహత్య



**చురకలు విలేకరి,ఇబ్రహీంపట్నం ,సెప్టెంబర్ 11 :** ఇబ్రహీంపట్నం మండలంలోని గోదూరు గ్రామానికి చెందిన భూరం దేవదాస్ (50) అనే వ్యక్తి సెప్టెంబర్ 9న ఎలుకల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడగా గురు వారం నిజామాబాద్ లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ తెలిపారు. మృతుని ఇద్దరు పిల్లలకు వివాహం కాకపోవడం, ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపం చెంది ఎలుకల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిసింది. మృతుని భార్య భూరం రాజమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అనిల్ తెలిపారు.

# నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

**చురకలు విలేకరి, ధర్మపురి,సెప్టెంబర్ 11 :** నెహ్రూ యువ కేంద్రం మై భారత్ ఆధ్వర్యంలో ధర్మపురి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని మైదానంలో బ్లాక్ లెవెల్ క్రీడా పోటీలు (టోర్నమెంట్) నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 13వ తేదీ నుండి 14 తేదీ వరకు వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్ ,షార్ట్ పుట్ , బ్యాట్మెంటన్ , చెస్ ,పోటీలు నిర్వహిస్తామని టోర్నమెంట్, పోటీల్లో పాల్గొనే క్రీడాకారుల వయసు :18 నుండి 30 లోపు గల పురుషులు మరియు మహిళలు ముందుగానే రిజిస్టర్ చేసుకోవాల్సిందిగా కోరారు , రిజిస్ట్రేషన్ కొరకు ఆర్గనైజర్స్ వినోద్ ( వాలీబాల్ ) 7893936305. చందు (కబడ్డీ ) 9701923542, వెంకీ 9949954529 లను సంప్రదించాలని కోరారు.

# పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి మడలం పెద్దాపూర్,సెప్టెంబర్ 11 :** మాజీ జడ్పీటీసీ కాటిపెల్లి రాధ శ్రీనివాస్ దంపతుల కుమారుడు శ్రీకర్ రెడ్డి ప్రమాద వశాత్తూ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను వారి స్వగృహంలో కలిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.వెంట నాయకులు అనూప్ రావు, తదితరులు ఉన్నారు.

# మోడీ సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**-ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య**



**చురకలు విలేఖరి,కమాన్‌పూర్ సెప్టెంబర్ 11 :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశంలో బీజేపీ సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య తెలిపారు.పెద్దపల్లిలో బుధవారం రాత్రి బీజేపీ జిల్లా కార్యాలయంలో సేవా పక్వాడ కన్వీనర్లు,కో కన్వీనర్లతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్సీ కొమురయ్య మాట్లాడారు.ప్రధాని మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని,బిజెపి ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవా పక్వాడ కార్యక్రమం నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. 15 రోజులపాటు జరిగే సేవ కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత కార్యక్రమాలు, రక్తదానం, ఆరోగ్య శిబిరాలు, మేధావుల సదస్సులు, మోడీ జీవితంపై ప్రదర్శనలు,క్రీడా పోటీలు,చిత్రలేఖనం పోటీలు,సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు ఇందులో భాగస్వామ్యం అయ్యేలా చూడాలని దిశానిర్దేశం చేశారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి, కందుల సంధ్యారాణి, కన్వీనర్లు,కో కన్వీనర్లు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ కొమురయ్యను నాయకులు ఘనంగా సత్కరించారు.

## దారుస్సలాంలో బెలూన్లను ఎగురవేసిన
# ఎంఐఎం జాతీయ ప్రధాన కార్యదర్శి పాషా ఖాద్రి



**చురకలు విలేఖరి,కరీంనగర్, సెప్టెంబర్ 11 :** మహమ్మద్ ప్రవక్త జన్మదిన పురస్కరించుకొని ఈద్ మీలాదునబి సందర్భంగా ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు ఎంఐఎం కేంద్ర కార్యాలయం హైదరాబాద్ దారుస్సలామ్ హెడ్ క్వార్టర్స్ లో గురువారం ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బెలూన్లను ఎగురవేసేందుకు మాజీ ఎమ్మెల్యే, ఎంఐఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రి హాజరై ,12 బెలూన్లను ఎగురవేశారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త జన్మదిన పురస్కరించుకొని చలో హైదరాబాద్ జల్సా రహమతులిల్ ఆలమీన్ ఆధ్యాత్మిక సదస్సు లో భాగంగా ప్రతి సంవత్సరం హైదరాబాద్ దారుసలాం హెడ్ క్వార్టర్లో 12 బెలూన్లను 2008 నుండి తన స్వంత ఖర్చుతో ఆనవాయితీగా ఎగరవేస్తున్నట్లు తెలిపారు.ఎమ్మెల్యే పాషా ఖాద్రి మాట్లాడుతూ..గులాం అహ్మద్ ఎంఐఎం పార్టీలో తెలంగాణ జిల్లాల నుండి నిత్యం పార్టీ అభివృద్ధి కోసం పరితపించే నిబద్ధత కలిగిన నాయకుడని, ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం మిలాదున్నబి ఆధ్యాత్మిక సదస్సుతో పాటు,మార్చిలో నిర్వహించే ఎంఐఎం పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున కరీంనగర్ నుండి వచ్చి, లక్షలాది రూపాయల ఖర్చుతో, తమ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాలను శిరసావహించి, మిలాదున్నబి సందర్భంగా గులాం అహ్మద్ 12 బెలూన్లను హైదరాబాద్ దారుసలాం హెడ్ క్వార్టర్ లో విధిగా ఎగురవేయడం అభినందనీయ మన్నారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు అఖిల్ ఫిరోజ్, ఆరిఫ్ అహ్మద్, ఎంఐఎం నాయకులు ఫసియుద్దీన్ ఖలీద్, షాకిర్ నవ్వి, అసదుల్లా బేగ్, తాజుద్దీన్, గాలిబోద్దీన్, ఫహీం అహ్మద్, వసీం, నాజిమ్, షేరా, వలి తదితరులున్నారు.

## ఆటో డ్రైవర్‌ను సన్మానించిన కరీంనగర్
# పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం



**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 11 :** కరీంనగర్: గత ఆదివారం కరీంనగర్ లో ఓ మహిళ ఆటోలో మరచిపోయిన నాలుగు తులాల బంగారు ఆభరణాలు ఉన్న బ్యాగ్ ను తిరిగి ఇచ్చి నిజాయితీ చాటుకున్న తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కనకం రాజేందర్ (40)ను కరీంనగర్ పోలీస్ కమీషనర్ కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ అభినందించి, సన్మానించారు. వేములవాడ నుండి కరీంనగర్ కు వచ్చిన ఒక మహిళ గీతాభవన్ వద్ద ఆటో దిగి ఆసుపత్రికి బయలుదేరిన క్రమంలో తన బ్యాగ్ ను ఆటోలో మరిచిపోయింది. బ్యాగ్ ను గమనించిన ఆటో డ్రైవర్ రాజేందర్ వెంటనే ఆమెను దింపిన స్థలానికి తిరిగి వెళ్లి బ్యాగ్ ను అప్పగించారు.బ్యాగ్‌లో నాలుగు తులాల బంగారు ఆభరణాలు, కొంత నగదు ఉన్నట్లు సదరు మహిళ తెలిపారు. తన కుటుంబంలో ఒకరు అనారోగ్యంతో ఉన్నందున,ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టడానికి తీసుకెళ్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.ఆటో డ్రైవర్ రాజేందర్ నిజాయితీని గుర్తించిన కరీంనగర్ సిపి గౌష్ ఆలం ఐపీఎస్.గురువారం కమీషనర్ కార్యాలయానికి పిలిపించి శాలువా కప్పి,జ్ఞాపిక అందజేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో మద్దెల రాజేందర్, పదాల రాజమౌళి తో పాటు పలువురు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## మంత్రి చేతుల మీదుగా
# ప్రొసిడింగ్ కాపీలు అందుకున్న లబ్ధిదారులు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 11 :** మంథనిలోని క్యాంపు ఆఫీస్ లో రాష్ట్ర మంత్రివర్యులు దుదిళ్ళ శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన మహిళలకు ఇళ్లు మంజూరు శాంక్షన్ లెటర్స్ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై సంతోషం వ్యక్తం చేస్తూ,తమ స్వంత ఇల్లు కల నెరవేరనుందని తెలిపారు. ఇల్లు లేని పేద కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేయడం ద్వారా ప్రభుత్వం సామాజిక న్యాయాన్ని స్థాపించిందని వారు అభిప్రాయపడ్డారు.అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర మంత్రివర్యులు దుదిళ్ళ శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ప్రతి లబ్ధిదారుడు త్వరలో స్వంత గృహంలో ఆనందంగా జీవించేందుకు కావలసిన అన్ని సహాయాలను అందిస్తాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో లలిత, ఎంపీ ఓ ఉమేష్ కృష్ణమూర్తి , గ్రామ కార్యదర్శి శ్రీధర్,కల్వచర్ల గ్రామ అధ్యక్షుడు కొలిపాక సారయ్య మరియు జంగిలి తిరుపతి, రెండ్ల కృష్ణమూర్తి , రొడ్డ సంపత్,ఆసం రాజు, గొట్టుముక్కల రాజు ,ఆర్ల రాజమౌళి,వేముల తిరుపతి, ముచ్చ కుర్తి శ్రీనివాస్, కట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# దేవాలయ వద్ద బోర్, మోటార్ కోసం నిధులు మంజూరు



**చురకలు విలేఖరి వీణవంక సెప్టెంబర్ 11 :** వీణవంక మండలం కనపర్తి గ్రామంలోని ఎల్లమ్మ గుడి వద్ద కరీంనగర్ ఎంపి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ ఎంపీ లాండ్స్ నిధుల నుండి ఎల్లమ్మ దేవాలయం వరకు బోర్వెల్ అలాగే మోటార్ బిగించారు. కృతజ్ఞత పూర్వకంగా మండల బిజెపి నాయకులు దేవస్థానం కమిటీ, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బత్తిని నరేష్,చేతి వెంకటేశ్వర్లు, పత్తి శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శులు బంగారు అభిలాష, కొయ్యడ శ్రీనివాస్, పర్లపల్లి అనిల్,అల్లపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఆలేటి శ్రీనివాస్ రెడ్డి,పత్తికొండల్ రెడ్డి,చిట్టి రెడ్డి కొండల్ రెడ్డి, బంగారు సారయ్య,చేతి యాదగిరి, పంజాల అనిల్, బుడుతుల ప్రకాష్,పర్లపల్లి స్వామి పాల్గొన్నారు.

# సాంస్కృతిక సారధి చైర్మన్‌ను కలిసిన కోండ్ర వెంకన్న



**చురకలు విలేఖరి, కమాన్‌పూర్ సెప్టెంబర్ 11 :** తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ ప్రజా యుద్ధనౌక గద్దర్ కూతురు వెన్నెల ని టిఎస్ఎస్ కళాకారుడు రామగిరి మండలం బేగంపేట మాజీ సర్పంచ్ కోండ్ర వెంకన్న గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు.బుధవారం వెన్నెల ను కలిసి తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పడుతున్న కష్టాల గురించి వివరించడం జరిగినది కళాకారులకు సకాలంలో జీతాలు అందేలా చూడాలని మరియు కళాకారులకు హెల్త్ కార్డులు బస్ పాసులు కళాకారులు ప్రభుత్వ పతకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రచారం చేయడానికి సౌండ్‌తో కూడిన వాహనాలు సమ కూర్చాలని మరియు జిల్లా హెడ్ క్వాటర్‌లో కళాకారుల కాలనీ నిర్మించాలని ఇంక పలు అంశాల పైన చర్చించి పూల భూకె అందించడం జరిగినది.

# న్యాయ పరమైన చట్టాల అవగాహన సదస్సు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 11 :** పెద్దపల్లి కలెక్టరేట్ లోని సెమినార్ హాల్లో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు మహిళ చట్టాలు పైన అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా సంక్షేమ అధికారి పి. వేణు గోపాల్ అధ్యక్షత వహిస్తూ నేటి సమాజంలో మహిళపై జరుగుతున్న హింసల పై అంగన్వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవ సంస్థ సెక్రటరీ శ్రీమతి కె. స్వప్న రాణి విచ్చేసి మహిళ చట్టాలు, పిల్లల సంరక్షణ, బాలల హక్కులు మరియు న్యాయ సంబంధిత పరిష్కారాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ ఆర్. రూప్సీ, అసిస్టెంట్ లీగల్ హెడ్ సంకీర్తన, ఎల్.సి. పి.ఓ శ్రీమతి వి. రజిత, అంగన్వాడీ టీచర్లు, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, మహిళా సాధికారత కేంద్రం బృందం పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన విజయోత్సవ సభ నిర్వహించడం అభినందనీయం

## -పెద్దపెల్లి జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్, సెప్టెంబర్ 11 :** గుండారం గ్రామ రిజార్వాయర్‌లో గణేష్ నిమజ్జనోత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించడంతో పాటు విజయోత్సవ సభ నిర్వహించడం అభినందనీయమని పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య అన్నారు.కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ఆదివరాహస్వామి క్షేత్రంలోని కళ్యాణ మండపంలో గురువారం గణేష్ నిమజ్జనోత్సవ విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. నవరాత్రుల ముగింపు సందర్భంగా నిర్వహించే గణేష్ నిమజ్జనోత్సవం కార్యక్రమాన్ని ఎలాంటి అవ్వాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా నిర్వహించడం చాలా బాధ్యతగా కూడుకున్న వ్యవహారమన్నారు.తాను కరీంనగర్‌లో జిల్లా పంచాయతీ అధికారిగా కొనసాగినప్పుడు గణేష్ నిమజ్జనోత్సవాన్ని ఉదయం 10:00 గంటలకు ప్రారంభమైతే మరుసటి రోజు ఉదయం 10:00 గంటల వరకు ఉండాల్సిన పరిస్థితి ఉండేదన్నారు.ఇక్కడ కూడా గుండారం రిజార్వాయర్ వద్ద గణేష్ నిమజ్జనోత్సవం రోజు మొదలుకొని మూడు గంటల వరకు నిమజ్జన కార్యక్ర మాన్ని ప్రశాంతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు.గణేష్ నిమజ్జన ఉత్సవానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించడంతో పాటు రెవెన్యూ,పంచాయతి అధికారుల తో పాటు వైద్య సిబ్బంది,పారిశుద్ధ్య సిబ్బంది వివిధ శాఖల అధికారులు సిబ్బంది కలిసి ప్రశాంత వాతావరణంలో నిమజ్జోత్సవ నిర్వహించడం ప్రశంసనీయమన్నారు.అలాగే గణేష్ నిమజ్జోత్సవ కార్యక్రమంలో సేవలం దించిన వారి సేవలను గుర్తించి వారిని అభినందించడం కోసం ప్రత్యేకంగా విద్యుత్ సభ నిర్వహించి వారికి శాలువాలు తప్పి సన్మానం చేయడంతో పాటు జ్ఞాపికలను అందించి వారి సేవను గుర్తించడం మంచి శుభకార్యక్రమమని కొనియాడారు.ఇక్కడి గుండారం రిజర్వాయర్ వద్ద సేవలందించిన అధికారులు సిబ్బందికి ఎల్లకాలం గుర్తిండిపోయే ఒక మధుర జ్ఞాపకంగా ఈ అభినందన సభలో వారికి జరిగిన సత్కారం చిరకాలం వారి మనసుల్లో గుర్తుండిపోతుందన్నారు.ఈ గణేష్ నిమజ్జనోత్సవ కార్యక్రమంలో గుండారం గ్రామ ప్రజల పాత్ర ప్రత్యేకమని కొనియాడారు. అలాగే పలువురు వక్తలు మాట్లాడుతూ.. గణేష్ నిమజ్జో త్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో పాలు పంచుకున్న వారందరికీ సన్మాన కార్యక్రమం నిర్వహించకు ఆలోచన చేయడంతో పాటు ఆచరణలో అమలు చేయడం అభినందనీయ మన్నారు.గత ఐదు సంవత్సరాల కాలం నుండి గుండారం రిజర్వాయర్ వద్ద గణేష్ నిమజ్జోత్సవ కార్యక్రమాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తుండడం కూడా చాలా సంతోషదగ్గ విషయమని పేర్కొన్నారు.రానున్న రోజుల్లో కూడా ఇలాగే ఒక మంచి వాతావరణంలో గణేష్ నిమజ్జోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా గణేష్ నిమజ్జోత్సవ కార్యక్రమంలో పాలు పంచుకున్న అధికారులకు సిబ్బందికి తదితరులకు శాలువల తప్పి జ్ఞాపకాల అందించి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే ఈ గణేష్ నిమజ్జోత్సవ విజయోత్సవ కు అధ్యక్షత వహించిన సీనియర్ జర్నలిస్ట్ జబ్బార్ ఖాన్ గణేష్ నిమజ్జోత్సవ కార్యక్రమానికి తన వంతు సేవలందించినందుకు పలువురు శాలువల కప్పి ఆత్మీయ సత్కారం చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నెల రాజు, సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, తహసిల్దార్ ముస్త్యాల వాసంతి,ఎంపీడీవో గంగాల లలిత, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటి కొండ శంకర్,గుండారం మాజీ సర్పంచులు ఆకుల ఓదెలు,ఆకుల గట్టయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# తారతమ్యాలు లేకుండా పార్టీ పటిష్టతకు కృషి చేయాలి

## -కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సమావేశం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 11 :** సీనియర్, జూనియర్ అనే బేధం లేకుండా,అందరిని కలుపుకొని కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గురువారం జరిగిన సమావేశంలో పార్టీ స్థితి గతుల మీద చర్చించారు.గంభీరావుపేట మండలంలో కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులకు పలు సమావేశంలకు కాని,వివిధ కార్యక్రమంలకు కాని సమాచారం ఇవ్వడం లేదని,పార్టీ పరంగా ఏ కార్యక్రమం చేసినా పిలువడం లేదని, సీనియర్ కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆరోపించారు.పార్టీ సిద్ధాంతం ప్రకారం, విధి విధానాలను బట్టి పార్టీ ని నడిపించే నాయకుడు సీనియర్, జూనియర్ అనే బేధం లేకుండా, అందరిని కలుపుకొని పార్టీ పటిష్టతకు కృషి చేసేలా, కార్యకర్తలను ప్రోత్సహించేలా ఉండాలని అంతేకాని, తనకు నచ్చినవాళ్లకు మాత్రమే చెప్పడం,మిగిలిన వాళ్లకు సమాచారం ఇవ్వక పక్కకు పెట్టడం వల్ల పార్టీ కార్యకర్తలలో నైరాష్యం,నిరాసక్తత కలుగుతుందని,నాయకుడు ప్రవర్తించే తీరువల్ల పార్టీకి నష్టం కలుగుతుందని, పార్టీ అదిష్టానంకు అప్రతిష్ట ఏర్పడుతుందని అన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొహమ్మద్ అక్బర్ ఖాన్, కామారెడ్డి హన్మాండ్ల గౌడ్, దమ్మ శ్రీనివాస్ రెడ్డి,నిమ్మల తిరుపతి గౌడ్, యెల్లె బాలకృష్ణ, గోపగారి లక్ష్మనారాయణ గౌడ్, మేర్గు నాగభూషణం, భూక్య మోహన్ నాయక్, ఇరిగి పర్శరాములు, ఎర్ర కిషన్ గౌడ్, శివంది దేవేందర్ MH, కోళ్లమద్ది ధర్మయ్య, జోగు సురేష్, అంబటి ఎల్లయ్య,రాజబోయిన నాగయ్య, సయ్యద్ ఉమర్ అలీ,సామలేటి రాజేందర్ శాస్త్రబోయిన బాలయ్య, భార రామచంద్రం,శాస్త్రబోయిన శ్రీశైలం, చింతల రవీందర్, మిద్దె రాజయ్య, చేపూరి పెద్ద దేవగౌడ్, ఎం, నీలకంఠం పలువురు నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీ నేతలను పరామర్శించిన నాయకులు



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 11 :** ఎల్లారెడ్డిపేట మండలములోని పలువురు బిజెపి నాయకులు అనారోగ్యంతో మండల కేంద్రంలోనీ అశ్విని హాస్పిటల్లో చికిత్స పొందుతుండగా వారందరిని బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి గురువారం పరామర్శించారు.ఎల్లారెడ్డిపేటకు చెందిన సీనియర్ బిజెపి నాయకుడు 71వ బూత్ అధ్యక్షులు నరసయ్య అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతూ ఉండగా అతడిని,బాకురుపల్లె తండా గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త జవహార్ తండ్రి అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగా అతడినీ,వీర్నపల్లి మండలానికి చెందిన సీనియర్ కార్యకర్త భూత వినోద్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అతడిని ఎల్లారెడ్డి పేట ఆసుపత్రికి చేరుకొని బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి పరామర్శించారు. క్షత గాత్రుల కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ముగ్గురి ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. వారందరి నీ ధైర్యంగా వుండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ చందుపట్ల లక్ష్మారెడ్డి, మండల అధ్యక్షులు రేపాక రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి దాసరి గణేష్, పట్టణ అధ్యక్షులు గంట బాల కిషన్ గౌడ్ , బిజెపి సీనియర్ నాయకులు సత్యం రెడ్డి, వంతడుపుల సుధాకర్, మానుక కుమార్, కిరణ్ నాయక్, అజ్మీరా గణేష్ నాయక్, జవహర్, చందుపట్ల రామ్ రెడ్డి, వంగల రాజ్ కుమార్ , మహిళా నాయకురాలు దుంపెన స్రవంతి పాల్గొని వారిని పరామర్శించారు,

# కాన్షీరాం విగ్రహం వద్ద లైట్ టవర్ ఏర్పాటుకు ఎమ్మెల్యేకు వినతి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ పెద్దపల్లి సెప్టెంబర్ 11 :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జండా కూడలి వద్ద గల కాన్షీరాం విగ్రహం వద్ద లైట్ టవర్ ఏర్పాటు చేయించాలని మాదిగ శక్తి వ్యవస్థాపకుడు బొంకూరి సురేందర్ సన్నీ, జిల్లా అధ్యక్షుడు కల్లెపల్లి రవి పెద్దపల్లి ఎమ్మెల్యేకు గురువారం క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. సర్వే నంబర్ 1072 లో జాంబవ చక్రవర్తి నిలువెత్తు విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు అనుమతులను ఇప్పించాలని శాసన సభ్యులు చింతకుంట విజయ రమణ రావును కోరారు. అలాగే వివిధ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. త్వరలోనే అనుమతులు పొంది జాంబవ చక్రవర్తి నిలువెత్తు విగ్రహం ఏర్పాటు చేస్తామని సన్నీ, రవి తెలిపారు.

# జిల్లా కలెక్టర్ ఆదేశాలతో కొనసాగుతున్న పాఠశాల పనులు

## -పనులను పరిశీలించిన సిరిసిల్ల ఆర్డీఓ ఎల్లారెడ్డిపేట తహసిల్దార్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 11 :** జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాలతో నారాయణపూర్ లోని ప్రాథమిక పాఠశాలలో పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి ఈ సందర్భంగా సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు గురువారం మధ్యాహ్నం పరిశీలించారు వారం రోజుల క్రితం పాఠశాల తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి వసతులపై ఆరా తీశారు గతంలో నిర్మాణం చేసి అసంపూర్తిగా ఉన్న తరగతి గదులను వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశాలు జారీ చేశారు అందులో భాగంగా పనికి సంబంధించిన ఇటుకలు సిమెంటు ఇసుక అన్ని రకాల సామాగ్రిని పాఠశాలకు తరలించి శరవేగంతో పూర్తిస్థాయిలో ఉపయోగపడేటట్టు పాఠశాల నిర్మాణ పనులు కొనసాగిస్తున్నారు అంతే కాకుండా పాఠశాలలో నీటి కొరత ఉందని 1.5 బోర్ మెటార్ తక్షణం పాఠశాలకు అందించి పిల్లలకు తాగునీటిని అందించారు సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు ఎల్లారెడ్డిపేట తహసిల్దార్ సుజాత ఏంసి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సాబేర బేగం పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవరాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి. నర్సయ్య మాజీ ఉపసర్పంచ్ సిరిపురం మహేందర్ ఉన్నారు.

# ప్రతి మొక్కను రక్షించాలి : డిపిఓ వీర బుచ్చయ్య



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 11 :** వనమహోత్సవంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి అని పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య అన్నారు. గురువారం కమాన్ పూర్ మండల కేంద్రంలో వన మహోత్సవంలో నాటిన మొక్కలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటి వాటిని పూర్తిగా రక్షించాలని వాటి చుట్టూ కంచెలు ఏర్పాటు చేసి వాటిని కాపాడాలని అన్నారు. ముఖ్యంగా మొక్కలు వాడిపోకుండా ఎప్పటికప్పుడు నీరు పోయాలని అన్నారు. ప్రభుత్వం మొక్కలు నాటేందుకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తోందని పేర్కొన్నారు. మొక్కలు నాటడం వల్ల అవి చెట్లు గా మారితే కాలుష్యం నివారించిన వారమవుతామని స్పష్టం చేశారు. ఆయన వెంట ఉపాధి హామీ ఏపీవో మాదాసు లావణ్య, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మల్యాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాలకు ముందస్తు చర్యలు చేపట్టాలి

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, సెప్టెంబర్ 11 :** రానున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకొని జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటి లింగాల గోదావరి తీరంలో ముందసుగా భక్తులకు సౌకర్యం గా అభివృద్ధి పనులుచేపట్టాలని మాజీ ఏఎంసీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ ప్రభుత్వాన్ని కోరారు. గతంలో జరిగిన పుష్కరాలకు కోటిలింగాల గోదావరి తీరానికి లక్షలాది మంది భక్తులు తరలి వచ్చారని, ఎల్లంపల్లి ప్రాజెక్ట్ తో కోటిలింగాల వద్ద గోదావరి రిజర్వాయర్ గా మారి భక్తుల ను కనువిందు చేస్తుందని,వచ్చే పుష్కరాల్లో అంచనాలకుమించి భక్తులు కోటిలింగాల గోదావరిలో పుణ్య



స్నానాలకువచ్చేఅవకాశం ఉండడంతో ముందస్తుఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందని, ప్రజాప్రతినిధులు, అధికారులు, కోటిలింగాలను సందర్శించి పుష్కరాల ఏర్పాట్లకు ప్రణాళిక రూపొందించి, ప్రభుత్వంద్వారా నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. వెల్గటూర్ నుండి 3 కిలోమీటర్ల దూరం ఉన్న కోటిలింగాలకు రోడ్డు విస్తరణ చేయడం,వాహన పార్కింగ్, ఆలయ పరిసరాల్లో సిసి పనులు,కోటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి పనులతో పాటు పలు ఏర్పాట్లు చేయాల్సి ఉండడంతో, ఆగమేఘాల తో కాకుండా ముందస్తుగానే చర్యలు తీసుకోవడం వల్ల పనుల్లో నాణ్యత ఉంటుందని అభిప్రాయపడ్డారు. శాతవాహన రాజధానిగాచరిత్రపటల్లోకెక్కిన చారిత్రక స్థలం కోటిలింగాలలో పుష్కరాల వరకు శాతవాహన మ్యూజియం ఏర్పాటు చేయాల ని,అత్యంత ప్రాచీన పుణ్యక్షేత్రం కోటిలింగాల ఆలయం, గోదావరి తీరప్రాంత అభివృద్ధి పనులు వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయం

**-ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ**
**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

**చురకలు విలేఖరి,మల్లాపూర్: సెప్టెంబర్ 11 :** అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయమని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. గురువారం మండలంలోని సిరిపూర్ గ్రామంలో ఏఎంసీ చైర్మన్ పుష్పలతతో కలిసి నూతనంగా



నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. మండలానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధికి సంబంధించిన 6 లక్షల 47 వేల 500 రూపాయల విలువగల 16 చెక్కులను నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వమని పేద మధ్యతరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే ప్రజలు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారికి ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చయిన వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందజేస్తుందని, నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. గత ప్రభుత్వంలో ఒక్క నూతన రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డు మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఎలాలా జలపతి రెడ్డి, మాజీ ఎంపీపీ నల్ల రాజన్న,మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి,నల్ల శ్రీనివాస్,బద్ధం శేఖర్ రెడ్డి, పుంద్ర శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం కోసం నిర్విరామ కృషి చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్

**-రైతుల కళ్ళల్లో ఆనందం చూడడమే ప్రభుత్వ ధ్యేయం**
**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 11 :** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప అధ్యక్షతన ఏర్పాటు చేసిన సాధారణ సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరై మార్కెట్ కి సంబందించిన పలు అంశాలపై అధికారులు, కమిటీ సభ్యులతో కలిసి చర్చించిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ..తదుపరి ఇటీవల కురిసిన వడగళ్ల వానకు పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో పోసిన దాన్యం వర్షానికి వరదలో కొట్టుకుపోయిన సందర్భంగా రైతుల ధాన్యానికి గతంలో ఎన్నడు లేని విధంగా ప్రభుత్వం



తరుపున నష్ట పోయిన రైతులు అయిన చుంచు మల్లయ్యకి 14,710/- మరియు సారయ్యకి 19,635 /-మరియు రాములుకి 6,705 /-రూపాయల విలువ గల నష్టపరిహార చెక్కులను పంపిణీ చేసారు. ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో పెద్దపల్లి మార్కెట్ పరిధిలోని రైతులకు ఎంత వరకు యూరియా అందజేయడం జరిగింది ఇంకా ఎంత వరకు యూరియా అందజేయాలనే అంశాలపై మరియు మార్కెట్ అభివృద్ధి కార్యక్రమాలపై సాధారణ సమావేశంలో చర్చించుకోవడం జరిగిందని అన్నారు. పెద్దపల్లి మార్కెట్ పరిధిలోని రైతులకు యూరియా అందించే విషయంలో రైతులకు ఇబ్బందులు లేవు అన్నారు. వర్షకాలం యాసంగి పంటలో వడగళ్ళ వర్షం కురిసి వరి ధాన్యం కొట్టుకు పోవడంతో మార్కెట్‌ను సందర్శించి నష్ట పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. దానికి అనుగుణంగా ఇచ్చిన మాట ప్రకారం మార్కెట్ చైర్మన్, మ్యానేజర్ ప్రవీణ్ మా సూచనల మేరకు ప్రభుత్వానికి నివేదికను అందజేయడం జరిగిందని ప్రభుత్వం నుండి చుంచు మల్లయ్యకి 14,710/- మరియు సారయ్యకి 19,635 /- మరియు రాములుకి 6,705 /- రూపాయల నష్ట పరిహార చెక్కులను నష్టపోయిన రైతులకు తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి సారి అందించడం జరిగిందని అన్నారు. రైతుల కోసం నిరంతరం పని చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వడ్ల కటింగ్ లేకుండా దించిపిస్తున్నామని తడిసిన మరియు రంగు మారిన ముక్కిపోయిన గింజ కటింగ్ లేకుండా రైస్ మిల్ యజమానులతో మాట్లాడి వడ్లు దిగుమతి చేపించడం జరిగిందని అలాగే విక్రయించిన వడ్లకు 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరిగిందని ఏ ఊరికి వెళ్లిన గత ప్రభుత్వం రైతులను ఏవిధంగా ఇబ్బందులు పెట్టినది అని రైతులే చెప్తారని అన్నారు. రైతుల కోసం నియోజకవర్గంలో అదనంగా 13 నుండి 1400 మెట్రిక్ టన్నుల యూరియాను దింపి నిల్వ ఉంచడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, వైస్ చైర్మన్ కూర మల్లరెడ్డి, డి ఎ. ఎం ప్రవీణ్ మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మరియు వ్యవసాయ మార్కెట్ అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సంఘాలకూ గుర్తింపునివ్వాలి




**చురకలు విలేకరి,జగిత్యాల, సెప్టెంబర్ 11 :** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలపై చర్చించడానికి పెన్షనర్ల సంఘాలకూ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్లో పాల్గొనడానికి గుర్తింపునివ్వాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ప్రభుత్వంను కోరారు. గురువారం ఆయన జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ 2014 లో రద్దు చేసిన అప్పటి బి.ఆర్.ఎస్. ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాలకు గుర్తింపు నివ్వడంతో పాటు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వం కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సి.హన్మంత్ రెడ్డి,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, అసోసియేట్ అధ్యక్షుడు బొల్లం విజయ్, ఉపాధ్యక్షులు వెలముల ప్రకాష్ రావు,దిండిగాల విఠల్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఎం.డి.యాకూబ్,సత్యనారాయణ,సయ్యద్ యూసుఫ్, ఎం.డి.ఇక్బాల్, విజయలక్ష్మి,కరుణ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి గల్ఫ్ కార్మికుల భరోసా



**చురకలు విలేఖరి,మల్లాపూర్ సెప్టెంబర్ 11 :** మండలంలోని వేంపల్లి గ్రామానికి చెందిన కండల అంజలి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, బాధిత కుటుంబానికి గల్ఫ్ వివిరావుపేట సంఘం ఆధ్వర్యంలో 57వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా గల్ఫ్ వివి రావు పేట సంఘ సభ్యులు మాట్లాడుతూ..గ్రామానికి చెందిన కండెల అంజలి కుటుంబం నిరుపేద కుటుంబం అంజలి తీవ్ర అనారోగ్యం పాలవ్వగా ఆమె ఆరోగ్యం బాగు చేసేందుకు లక్షల రూపాయలు ఖర్చు చేసిన ఆమె కోల్పోపోవడం నిరుపేద కుటుంబం కావడంతో తీవ్ర అప్పుల పాలైందని వారు తెలిపారు. దీని గుర్తించిన గల్ఫ్ వీవిరావుపేట సంఘ సభ్యులు తమ వంతు బాధ్యతగా ఆర్థిక సహాయాన్ని చేసినట్లు తెలిపారు. గల్ఫ్ వీవీ రావు పేట సంఘం గతంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిందని గుర్తు చేశారు. దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వి వి రావుపేట గల్ఫ్ కార్మిక సంఘం సభ్యులు పెనుకుల అశోక్, ఆరెల్లి మహేష్,విష్ణు రాజా, మచ్చర్ల అదిరెడ్డి, నారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో భారీ వర్షం

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ సెప్టెంబర్ 11 :** హుజరాబాద్ పట్టణంలో గురువారం రాత్రి భారీ వర్షం పడింది. రోడ్లన్నీ ఎక్కడికి అక్కడ జలమయమయ్యాయి. లోతట్టు కాలనీలోకి నీరు చేరింది. ప్రధాన రహదారుల సైతం కాకతీయ కాలువను తలపించే రీతిలో ప్రవహించాయి. ఆకాశం బద్దలైందా.. అనే విధంగా కుండపోత పడింది. కొంతమంది కామారెడ్డి లో పడినట్టుగా పడిందని వ్యాఖ్యానించారు. సుమారు రెండు గంటలసేపు ఎడతెరిపి లేకుండా వర్షం పడింది. ఒక దశలో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. భారీగా పడిన వర్షం పట్టణంలో చర్చనీ అంశం అయింది. మున్సిపల్ అధికారులు రంగంలోకి దిగి చర్యలు చేపట్టారు. పలుచోట్ల విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. గత 25 ఏళ్లలో ఇలాంటి వర్షాన్ని ఎన్నడూ చూడలేదని పట్టణానికి చెందిన తాళ్ల సత్యనారాయణ తెలిపారు. ఇంత భారీ వర్షాన్ని గతంలో ఎన్నడూ చూడలేదని స్థానిక వ్యాపారి మంచికట్ల ఆంజనేయులు వివరించారు. ఇంత వర్షాన్ని ఊహించలేదని పట్టణ నివాసి వెంకటేశ్వరరావు తెలిపారు.

# షుగర్ ఫ్యాక్టరిని పునరుద్దరించాలని అఖిలా పక్షం నాయకల డిమాండ్

**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి,మండలం, సెప్టెంబర్ 11 :** ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరిని వెంటనే పునరుద్దరించాలని అఖిలా పక్షం నాయకలు డిమాండ్ చేసారు. గురువారం తులా గంగవ్వ ట్రస్ట్ మరియు తెలంగాణ జనసమితి పార్టీ రైతు విభాగం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా సీపీఐ, సీపీఐ ఎమ్మెల్, న్యూ డెమోక్రసీ, బీఆరెస్ పార్టీ, సమాజ్ వాదీ పార్టీ, బీసివైసీ పార్టీల ప్రతినిధులు, చెరుకు రైతు సంఘం, రైతు సంఘాల ప్రతినిధులు, చెరుకు రైతులు పాల్గొని వివిధ తీర్మానాలు ఆమోదించారు. ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పరిధిలో రైతులు 15 వేల



ఎకరాల విస్తీర్ణంలో చెరుకు నాటాలని అందుకు ఫ్యాక్టరీని పునరుద్ధరణకు ప్రభుత్వం తరుపున రైతులకు నమ్మకం కల్పించాలని తీర్మానించారు. ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం ఏర్పాటు అయిన శ్రీధర్ బాబు కమిటీని జీవన్ రెడ్డి ద్వారా స్థానిక అధికార పార్టీ నాయకుల ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఈ నెలలో కలిసి తొందరలో అనగా వచ్చే సీజన్ వరకు పునరుద్ధరణ పనులు ప్రారంభించుటకు వినతి పత్రం సమర్పించి ప్రభుత్వ హామీని అమలు చేయాలని తీర్మానించారు. ఫ్యాక్టరీ పరిధిలో అన్నీ గ్రామాల్లో రైతులని కలిసి చెరుకు నాటాడానికి కృషి చేయాలని అలాగే చెరుకు రైతు సంఘాలను ఏర్పాటు చేయాలని తీర్మానించారు. ఈ సమావేశంలో తులా రాజేంధర్ కుమార్, కంతి మోహన్ రెడ్డి, తెలంగాణ జనసమీతి రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు, కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ. మామిడి నారాయణ రెడ్డి, ప్రవీణ్ గోరుమంతుల, చెన్నమననేని శ్రీనివాస రావు, దారిశెట్టి రాజేష్, మారు సాయిరెడ్డి, చెన్న విశ్వనాథం, ముజాహిద్, చింత భూమేశ్వర్, చింతకుంట శంకర్, గుయ్య సాయి కృష్ణ యాదవ్, లింబారెడ్డి, రాజారెడ్డి, ఎలిసే పాపన్న తదితరులు పాల్గొన్నారు.

# పట్టించుకుంటే పర్యాటక కేంద్రం

**-గోదావరి తీరాన 900 ఎకరాల కుర్రు**
**-గతంలో ప్రతిపాదన రూపొందించిన పర్యాటకశాఖ**
**-పర్యాటక కేంద్రంతో రెండు జిల్లా లకు ఆదాయ వనరులు**





**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (11) :** చుట్టు నీటి ప్రవాహం.. మధ్య లో విశాలమైన కుర్రు (ద్వీపం) ప్రాంతం చెట్లు, వన్యప్రాణుల సంచారం, ఆహ్లాద కర వాతావరణంతో ఆ ప్రదేశం చూడ ముచ్చటగా ఉంటుంది. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్లోని దిండి, దివిసీమ, పాపి కొం డలకు తీసిపోని విధంగా ఈ ప్రదేశం కనిపిస్తోంది. జగిత్యాల, నిర్మల్ జిల్లాల మధ్య ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి శివారులో గోదావరి నది ప్రవహిస్తోంది. గోదావరి మధ్యలో 900ఎకరాల విస్తీర్ణంతో కుర్రు ఉంది. ఈ ప్రాంతాన్ని పులి కుర్రుగా పిలుస్తుంటారు. వేసవి సెలవుల్లో సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. అపుడప్పుడు ఈ ప్రదేశంలో సినిమా షూటింగులు సైతం జరగడం విశేషం. మహారాష్ట్రలోని నాసిక్ నుంచి ఉద్భవించిన గోదావరి నది ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల మీదుగా ఇబ్రహీంపట్నం మండలం కొమటికొండపూర్ వద్ద జగిత్యాల జిల్లాలోకి ప్రవహిస్తోంది. మండల కేంద్రానికి 10కి.మీ.దూరంలో వేములకుర్తి- బర్తిపూర్ సమీపంలో గోదా వరి నది మూడుపాయలుగా విడిపోయి నీరు ప్రవహిస్తోంది. మధ్యలో విశాలమై నకుర్రు ప్రాంతం ఏర్పడింది. ఎస్ ఆర్ ఎస్పీ కి మించి నీరు చేరినపుడు గోదావ రిలోకి నీటిని వదులుతారు. ఆ సమయంలో సమీప గ్రామాలు, వ్యవసాయ భూములు ముంపునకు గురి కాకుండా ఈ మూడు పాయల నీటి ప్రవాహంతో దోహదపడుతోంది. తెలంగాణలో పర్యా టక ప్రాంతాలను గుర్తించి అభివృద్ధి చేయాలని తెలంగాణ రాష్ట్రప్రభుత్వం సంకల్పించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రభుత్వం ఆదేశాల మేరకు ఏ డాదిన్నరక్రితం అప్పటి జగిత్యాల సబ్ కలెక్టర్ శ్రీకేషాట్కర్ ఈ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ ప్రదేశాన్ని చూసి మంత్రముగ్ధుడైన ఆయన పర్యాటక కేంద్రంగా ఆమోద యోగ్యంగా ఉంటుం దని ప్రభుత్వానికి నివేదించారు. తదా నంతరం పర్యాటకశాఖ అధికారులు పరిశీలించి ప్రభుత్వానికి ప్రతిపాదన రూపొందించి అందించడం జరిగింది.

పట్టించుకుంటే పర్యాటక కేంద్రం.. ఇబ్రహీంపట్నం మండలం లోని వేములకుర్తి కుర్రు ప్రాతం మెదలై నిర్మల్ జిల్లా పోన్కల్ మధ్య గోదావరి నదికి మూడుపాయల నడుమ 900 ఎకరాల భూమి ఉన్నట్లు రెవెన్యూ అధికారులు గుర్తించారు. ఇక్కడ పర్యాటక కేంద్రంతో పాటు అతిథి గృహాలు, హోటల్ లు ఏర్పా టు చేయాలనుకుంటున్నారు.పర్యాట కులను ఆకట్టుకునేందుకు అధునా తనమైన పార్కు అదే విధంగా ఋలు సంచరిస్తున్న నేపథ్యంలో జింక లు, ఇతరత్రా పక్షులు, జంతువులకు ప్రట త్యేక పార్కులను ఏర్పాటు చేస్తే బాగుంటుందన్న అభిప్రాయాలు వ్యక్తమవు తున్నాయి. అదే విధంగా కుర్రు ప్రాంతం చేరుకోవడానికి బోట్లు లేదా వంతెన ఏర్పాటుచేయడం ద్వారా పర్యాటకులసంఖ్య పెరుగుతోంది. ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం ద్వారా నిర్మల్, జగిత్యాల, నిజామబాద్, కరీంనగర్, కొమరంభీం జిల్లాల పర్యాటకులను విశేషంగా ఆకట్టుకోవడంజరుగుతోంది. పర్యాటక, రెవెన్యూ అధి కారుల ప్రతిపాదనకు అనుగుణంగా ప్రభుత్వం ఆమోదం తెలిపి నిధులు మంజూరు చేస్తే పులికుర్రు మరో దిండిని మరిపిస్తోంది అనడంలో ఎలాంటి సందేహం లేదు.

**పర్యాటక కేంద్ర ఎర్పాటు**

**తెలంగాణ అభివృద్ధిలో ఈప్రాతం ఓ భాగం అవుతుంది**

**దేశెట్టి రాజరెడ్డి... (కాంగ్రెస్ నాయకులు)**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,టురిజం శాఖ లు ఈ ప్రాంతంపైన దృష్టిసారించి 900 ఎకరాల కుర్రు స్థలంలో పర్యాటక కేంద్రం ఏర్పాటు చేస్తే తెలంగాణ అభివృద్ధిలో ఈప్రాతం ఓభాగం అవుతోంది. ఈ ప్రాంతాన్ని ఉన్నత అదికారులు పరిశీలించి ప్రభుత్వం కు నివేదిక మరో మారు పంపి పర్యటక కేంద్రం ఎర్పాటు చేయ్యలి.

**టూరిజం శాఖ అధికారులు పరిశీలించాలి**

**గుజ్జె గంగాధర్ ....(బిజెపి నాయకులు )**

తెలంగాణ టూరిజం శాఖ ఉన్నత అధి కారులు స్పందించి గతం లో గతం లో జగిత్యాల సబ్ కలెక్టర్ శ్రీకెష్ లట్కర్ అందజేసిన నివేదికను మరో సారిపరిశీలించి కుర్రు ప్రాంతాన్ని మరో మారు పరిశీలించి పర్యటక కేంద్రం ఎర్పాటు కోసం కృషి చేయ్యలి.



## వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట వేస్తా





**-ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా శ్రీనివాస్**
**-ప్రధాన కార్యదర్శిగా గోపి**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (పెద్దపల్లి)సెప్టెంబర్ 11 :** పెద్దపల్లి ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా గుడ్ల శ్రీనివాస్ (సాక్షి స్టాఫ్ రిపోర్టర్) ఎన్నికయ్యారు.గురువారం రీక్రియేషన్ క్లబ్బులో ప్రెస్‌క్లబ్ ఎన్నికల నామినేష నులు,ఉపసం హరణలు జరిగాయి. ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడి బాద్యత కోసం రెండు నామినేషన్లు దాఖలు కాగా,ఒకరు పోటీ నుండి విరమించు కున్నారు. దీంతో గుడ్ల శ్రీనివాస్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, అనేక యేళు ళ్గా పెండింగులో ఉన్న జర్నలిస్టుల ఇండ్లస్థలాలు, ఇండ్లకోసం పాటుపడతానని స్పష్టం చేశారు.ఇదిలా ఉండగా ప్రధాన కార్యదర్శిగా కొల్లూరి గోపాల్ (టివి5),ఉపాధ్యక్షులుగా బెజ్జంకి నరేష్ (ప్రజాదర్బార్), తిర్రి తిరుపతి గౌడ్ (రాజ్ న్యూస్), కోశాధికారిగా ఆరెల్లి మల్లేష్ వార్త స్టాఫ్ రిపోర్టర్ .ఆర్గనైజింగ్ సెక్రెటరీగా జంగిలి రాజు యాదవ్ (హెచ్‌ఎం టివి), సహాయ కార్యదర్శులుగా ఆర్మూమల్లేష్ యాదవ్ (నమస్తే తెలంగాణ),కత్తెర్ల తిరుపతి యాదవ్ (టిన్యూస్),అనకట్ల ప్రసాద్ (360 న్యూస్), కార్యవర్గ సభ్యులుగా మర్రి సతీష్ రెడ్డి (సాక్షి), తిర్రి శంకర్ (99న్యూస్), సంకె రాజు (మహా టివి), నాగిశెట్టి శ్రీనివాస్ (24క్ష్7), కొయ్యడ తిరుపతి (నమస్తే తెలంగాణ) సాబీర్ పాషా (మనం),తిర్రి సుధాకర్ గౌడ్ (సిటికేబుల్),మాచర్ల వంశీక్రిష్ణ (ఐన్యూస్),నగునూరి శ్రీనివాస్ (మన తెలంగాణ),తూర్పాటి శ్రీనివాస్ (నమస్తే తెలంగాణ) ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా ఎర్రోజు వేణుగోపాల్, సహాయ అధికారులుగా బందెల రాజశేఖర్, తంగళ్ళపల్లి మధుసూధన్ ఎన్నికలు నిర్వహించారు.

## సత్ఫలితాలనిస్తున్న పట్టణ కాంగ్రెస్ పార్టీ ఇంటింటి సర్వే



**-పాత బోరుబావికి పంపు మోటారు బిగింపు**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్11 :** ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామపంచాయతీ లోని 14 వార్డులలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు ఆధ్వర్యంలో ఇటీవల చేపట్టిన ఇంటింటి సర్వే మంచి సత్ఫలితాలనిస్తుంది.పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కిష్టంపల్లి కిషన్ దాస్ పేట యాదవ కాలనీ, ఇందిరమ్మ కాలనీ, వడ్డెర కాలనీ, హై స్కూల్ ఏరియా అంబేద్కర్ నగర్ బస్ స్టాండ్ బిసి కాలనీ లో వివిధ వార్డులలో ఇంటింటి సర్వే చేశారు.ఈ సందర్భంగా పలు సమస్యలను ప్రజల నుండి తెలుసుకొని తహాసిల్దార్ సుజాత , గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో సత్తయ్య, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ వివిధ శాఖల మండల అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారాన్ని చూపారు.అంబేద్కర్ నగర్లో బోరు బావిలో కొత్తగా పంపు మోటారు బిగించి వాటర్ సమస్యను గురువారం పరిష్కారం చూపారు.అట్టి పంపు మోటార్ను ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి, పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్రెడ్డి, గుర్రపు రాములు, పందిర్ల శ్రీనివాస్ గౌడ్, అంతేర్పుల గోపాల్ మిర్యాల్ కర్ చంద్, రాజేష్,సోషల్ మీడియా ప్రతినిధులు బీపేట రాజ్ కుమార్, ఇలియాస్ బాబా అంబేద్కర్ నగర్ కాలనీవాసులు గ్రామపంచాయతీ సిబ్బందిపాల్గొని ప్రారంభించారు.